రాగం : తాళం : గానం :
రచన : కలగ కృష్ణమోహన్ సంగీతం : కె. రామాచారి

# 56. మొన్న అలా

ప ॥ మొన్న అలా వెళుతుంటే ఆమని కనిపించింది
వెనక తిరిగి ఓరగా నావైపే చూసింది
ఆ చూపుతోనే చిరునవ్వుతోనే
ఆకుపచ్చ తీరాలకు రమ్మని నను పిలిచింది ॥ మొన్నఅలా ॥

చ ॥1 తెలిరెల్లు బయలులో కాస్తసేపు నడిపించి
తొలికారు రాగాలను కాస్తకాస్త వినిపించింది
పొదపొదపై ఆకుపచ్చ సంతకాలు చేసి
పరిమళించు పూలెదల పరిచయాలు చేసింది ॥ మొన్నఅలా ॥

చ ॥2 తనతో ఉన్నంత సేపు నా ఉనికే మరచి
తెలియరాని హాయేదో అణువణువున కలిగి
తనవైపే చూస్తుంటే నీతోనే నేనంటూ
నా వలపు గూటిలోన కాస్తచోటు అడిగింది ॥ మొన్నఅలా ॥